

# ఆనాటి అపురూప చిత్రాలు
## ఈనాటి సమగ్ర పరిచయాలు
- ప్రొ.డా.జ్ఞానేశ్వర రావు కె.వి.ఎస్



## తెనాలి రామకృష్ణ - 5

రాయలవారి అంతఃపుర మందిరంలో దేవేరి వీణ వాయిస్తూవుంటుంది. ఎదురుగా పాటకు అనుగుణంగా నర్తకుల నృత్యవిన్యాసం.

జయదేవుని అష్టపది

2. చందన చర్చిత నీలకళేబర పీతవసన వనమాలీ

కేళి చలన్మణికుండలమండిత గండయుగ స్మితశాలీ

హరిరిహ ముగ్ధ వధూనికరే! విలాసిని విలసతి కేళిపరే..

కాపి విలాస విలోల విలోచన ఖేలనజనితమనోజం

ధ్యాయతి ముగ్ధవధూ రధికం  మధుసూదన వదన సరోజం

ధ్యాయతి ముగ్ధవధూ రధికం  మధుసూదన వదన సరోజం

హరిరిహ ముగ్ధ వధూనికరే! విలాసిని విలసతి కేళిపరే....

శ్లిష్యతి కామపి చుంబతి కామపి రమయతి కామపి రామాం

పశ్యతి సస్మిత చారుతారాం అపరామనుగచ్ఛతి వామాం

హరిరిహ ముగ్ధ వధూనికరే! విలాసిని విలసతి కేళిపరే..

చందన చర్చిత నీలకళేబర పీతవసన వనమాలీ ॥

రాయలు ప్రవేశం. నర్తకులు నమస్కరిస్తూ నిష్క్రమిస్తారు. : ఆపేశారేం మహారాణీ?

రాణి: గోవింద సాక్షాత్కారం కలిగిందిగా మహాప్రభో!

రాయలు: హుం.హుం. దేవీ ఈనాడు మాకు పర్వదినం. సభలో సాహిత్య సరస్వతి– అంతఃపురంలో సంగీత సరస్వతి. మా ఆనందానికి అంతేలేదు.

రాఅణి:  ఏమిటా హస్తభూషణం ప్రభూ?

రాయలు: బహుమానం.

రాణి: అందుకునే పుణ్యాత్ములెవరో?

రాయలు: మీవారే.

రాణి: వారు సాధించిన మహత్కార్యం?

రాయలు: ఒకకవి తన కవిత్వంతో రాజసభను మెప్పించాడు. ఆ కవితకు మెరుగులుదిద్ది మేము మెప్పించాం. మెచ్చి ఆ కవిరాజు ఈ రాజకవికి ఈ బహుమానం అందించాడు.

రాణి: ఎవరా కవి?

రాయలు: వికటకవి. తెనాలి రామకృష్ణయ్య. ★★★

కవి భార్య కమల: మాధవా. నాన్నొస్తున్నాడేమో చూడరా.

చదువులబల్ల దగ్గిర మాధవుడు: వస్తున్నట్టున్నారమ్మా.

తల్లి: ఐనా పోయి చూడరా.

పిల్లవాడు: తనేవస్తాడుగాని నేను చూస్తున్నానని వస్తాడా? –తన కోపమె తన శత్రువు–తన శాంతమె తనకు రక్ష...

తల్లి: మాధవా.

పిల్లవాడు: ఇంకా రాలేదనుకుంటా——(చదువు)అంటే మనం శాంతంగావుంటే ఎప్పుడూ కోపం రాదు.

తలి: ఒరే అబ్బాయ్. చాలా పొద్దుపోయింది. వస్తున్నారేమో చూడు నాన్నా.

పిల్లవాడు: రాలేదమ్మామొర్రో రాలేదు. చూస్తూనేవున్నా.——ఏదో కూనిరాగం తీస్తాడు.

రా.కృ.కవి వచ్చి: మాధవా.

పిల్లవాడు: అబ్బా. రాలేదమ్మామొర్రో రాలేదు.

కవి: ఎవరయ్యా?

పిల్లవాడు–చూడకుండానే. : మహారాజశ్రీ మా నాన్నగారు.

కవి——నవ్వుతూ: ఓ!

మాధవుడు: అమ్మా అమ్మా. చూడు.నాన్న వేషంవేసుకు వచ్చాడే. ★★★

రాయల కవిపండితగోష్ఠి మందిరం. భువనవిజయం.

ఒక కవి: ధూర్జటి మహాకవిగారి కాళహస్తి మహత్యంలో భక్తిరసం తొణికిసలాడుతూ వుంటుంది.

తాతాచార్యులు: అందులో ఆశ్చర్యం ఏముంది? అహోరాత్రాలు సానివాడలో కాపురమాయె. సరసులతో సహవాసమాయె. భక్తి రక్తులు బాగానే కుదురుతాయి.——ప్రతీహారి రాజు రాకను తెలుపుతూ దండంతో శబ్దం చేస్తాడు. –జయజయధ్వానాలమధ్య శ్రీకృష్ణదేవరాయలు ప్రవేశం. గౌరవపురస్సరంగా అందరూ లేచి నిలబడి ఆయన ఆసీనుడు కాగానే అందరూ కూర్చుంటారు.

రాయలు: పండితులందరికీ అభివాదములు. ఆపేశారేం? ఇక విద్యావినోదం కానివ్వండి.

ఒక కవి: అడవిలో ఏ దిక్కూ మొక్కూ లేకుండా పడివున్న శివలింగానికి తిన్నడు భక్తితో సేవ చేస్తాడు. –పద్యం——

రాయలు: స్తుతమతియైన ఆంధ్రకవి ధూర్జటిపల్కుల కేలకల్గెనో
అతులిత మాధురీమహిమ...

తె.రా.కృ.కవి: హా తెలిసెన్ భువనైకమోహనో

ద్ధత సుకుమార వారవనితా జనతాశనతాపహారి సం

తత మధురాధరోదిత సుదారసధారల గ్రోలుటన్ జుమీ!

అంతేనా తాతయ్యా?

ధూర్జటి: అంతేనేమో మనవడా. —నవ్వులు మారుమ్రోగుతాయి. ★★★

తాతాచార్యులు: మొన్నటిది ఆ వరస. ఈవేళ ధూర్జటిగారిది ఈ వరస. చూస్తూ ఊరుకోవలసిందేనా?

భట్టుమూర్తి ( రామరాజ భూషణుడు): ఊరుకుంటామా? ఆ నోటికి తాళం వేయిస్తాను చూడండి. –

భట్టుమూర్తి——కావలివానితో: గోవిందయ్యా. నీతో ఓచిన్నపనివుంది.

గోవిందయ్య: చెప్పండి స్వామీ చేసేస్తాను.

భట్టుమూర్తి: రామకృష్ణయ్య వెనకాల వస్తున్నాడు. కనపడకుండా నువ్వడిగినట్లే " కుంజర యూథంబు దోమకుత్తుక జొచ్చెన్" సమస్యని అడుగు.

గోవిందయ్య: ఓస్. అంతేగద. అడిగేస్తాను మీరక్కడే కూర్చుని చూస్తూ వుండండి. —అంతలో రామకృష్ణయ్య వస్తాడు.

కావలి: అయ్యగారూ.

రామకృష్ణయ్య: ఏం నాయనా?

కావలి గోవిందయ్య: అయ్యగారూ. " కుంజర యూథంబు దోమకుత్తుక జొచ్చెన్".ఈ సమస్యని తమరే పూరించాలి.

రామకృష్ణయ్య——పరిసరాలు పరికించి :

గంజాయిత్రాగి తురకల।సంజాతముతోడ కల్లు చవిగొన్నావా?

లంజలకొడకా–ఎక్కడ। " కుంజర యూథంబు దోమకుత్తుక జొచ్చెన్"?

కావలివాడు చెంపలు వాయించుకుంటాడు.

కవి:ఊం.గట్టిగా. —నిష్క్రమిస్తాడు.

భట్టుమూర్తి: హరిహరి. ఆ దీవనలన్నీ నాకే గురుదేవా.

అప్పలాచార్యులు: అన్నీమీకే అని ఎందుకనుకోవాలి భట్టుమూర్తిగారూ. అందులో మాకూ భాగముంది.

తాతా: ఛీ. అప్రాచ్యుడా.

భట్టుమూర్తి: ఈ అవమానాలతో జీవించడంకన్నా మరణించడమే మంచిది.

అప్పలా: ఔనౌను. అది చాలామంచిది.

తాతా: చచ్చి ఏం సాధిస్తావు భట్టుమూర్తీ? ప్రభువుతోచెప్పి ఈ కోణంగి సంగతి తేల్చుదాం.

★★★ (సశేషం)

COMMENTS